# ప్రధాన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన శేషెల్స్ పార్లమెంటరీ డెలిగేషన్

ఆగష్టు 10, 2017

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది ని ఈ రోజు 12-మంది సభ్యులతో కూడిన శేషెల్స్ పార్లమెంటరీ బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. బృందానికి స్పీకర్ Hon. ప్యాట్రిక్ పిల్లే నేతృత్వం వహించగా, బృందంలో ప్రభుత్వ కార్యకలాపాల నాయకుడు, Hon. చార్లెస్ డే కొమ్మమోండ్ వున్నారు.

ప్రధాన మంత్రి రెండు దేశాల చట్ట సభల మధ్య పెరుగుతున్న రాకపోకలను స్వాగతించారు. దగ్గరి భాగస్వాములుగా భారత్ మరియు శేషెల్స్ ల మధ్య, హిందూ మహాసముద్రం తో కలుపుకొని, ధృఢమైన మరియు గట్టి సంబంధాలు నెలకొల్పటంలో వారి పాత్రను ప్రధాని మెచ్చుకొన్నారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని ప్రగాఢం చేయడానికి సహాయపడ్డ మార్చ్ 2015 లో తాను శేషెల్స్ కు చేసిన పర్యటన ను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరియు ఇరు ప్రజల మధ్య రాకపోకల ను మరింత పెంచే విషయములో తమ దృష్టికోణాలను డెలిగేషన్ ప్రధానితో పంచుకున్నారు.

లోక్ సభ స్పీకర్ ఆహ్వానం మేరకు శేషెల్స్ పార్లమెంటరీ డెలిగేషన్ భారత్ కు అధికార పర్యటన పై వచ్చి వుంది.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 10, 2017